RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 40 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 3 శనివారం,మే,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# దశలవారీగా చెప్పాలి

**కులగణన వివరాలను కేంద్రం ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలి**
**తెలంగాణ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలి**
**రేవంత్‌రెడ్డిని అభినందించిన సీడబ్ల్యూసీ**
**కులగణన తెలంగాణకే గర్వకారణమన్న సీఎం రేవంత్**
**రెండు గంటలపాటు కొనసాగిన సమావేశం**



న్యూఢిల్లీ, మే 2: 'కులగణనకు సంబంధించి ప్రతీ దశను స్పష్టంగా చెప్పాలి. ఏది ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టమైన కాలక్రమం ప్రకటించాలి. 11 సంవత్సరాల కాంగ్రెస్ పోరాటానికి మోదీ ప్రభుత్వం తలవంచింది.' అని సీడబ్ల్యూసీ తీర్మానించింది. శుక్రవారం న్యూఢిల్లీలో సమావేశ మైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది.'దేశం మొత్తం జవా బుదారీతనం, జవాబుల కోసం ఎదురుచూస్తోంది. పహల్గాం పిరికిదాడి వెనుక ఉన్న వారు తీవ్రంగా శిక్షించబడాలి. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ విషయంలో విపక్షాలన్నీ కేంద్రానికి మద్దతుగా ఉంటాయి. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉంటాం' అని సీడబ్ల్యూసీ తీర్మానించింది.ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ భారత్‌పైకి ఉసిగొల్పుతున్న పాకిస్థాన్‌కు తప్పక శిక్ష విధించాలని కమిటీ ప్ర భుత్వాన్ని కోరింది. 'ఈ సమయంలో మనం ఎటువంటి భేదాలు లేకుండా ఐక్యంగా ఉం డాలి.' అని సీడబ్ల్యూసీ పేర్కొంది. ఈ సమావేశం రెండు గంటల పాటు కొనసాగింది.

### తెలంగాణ మోడల్ అనుసరించాలి

కులగణనకు తెలంగాణ మోడల్‌ను పరిగణలోకి తీసుకోవాలని సీడబ్ల్యూసీ తీర్మా నం చేసింది. తెలంగాణ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు అభినం దించారు. తెలంగాణలో లక్షమందికి పైగా ఎమ్యునరేటర్లతో కులగణన చేసినట్టు, ఒక్కో ఎమ్యునరేటర్‌కు 150 ఇళ్లను అప్పజెప్పి.. రోజుకు 10 ఇళ్ల చొప్పున శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా సర్వే నిర్వహించినట్టు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. 'తెలంగాణలో చేపట్టిన కులగణన సర్వేను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని సీడబ్ల్యూసీలో తీర్మానం చేయడం.. తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని.. ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియ విష యంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలవడం ఎంతో గర్వంగా ఉంది' అని సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్‌వేదికగా ట్వీట్ చేశారు.

### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించిన తీర్మానాలు

జనాభా లెక్కల్లో భాగంగా కులాల వారీగా జనాభా డేటాను సేకరించాలని కాంగ్రెస్ 11 సంవత్సరాల నుంచి డిమాం డ్ చేస్తోంది. చివరకు మోదీ ప్రభుత్వం అంగీకరించింది. అయితే కులగణనపై కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్‌పై ప్రధాని మోదీ ఎదురుదాడి చేశారు. అయితే కుల గణనపై నిర్ణయం తీసుకున్నప్పటికీ ప్రభుత్వం ఏమి చేయాలనుకుంటుందో పూర్తి వివరాలు వెల్లడించలేదు.. అందు కు సంబంధించిన నిధులు కూడా కేటాయించలేదు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఏప్రిల్ 16, 2023న కులగణనకు డి మాండ్ చేస్తూ ప్రధానమంత్రికి లేఖ రాశారు. సమగ్ర కులగణన చేయాలని కోరడంతో పాటు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీ రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని రాహుల్ గాంధీ కూడా బలమైన వాదన వినిపిస్తున్నారు. ఉదయ్‌పూర్‌లో జరిగిన 2022 నవ సంకల్ప్ శిబిరంలో, ప్రభుత్వ విధానాలు అణగారిన వర్గాల జీవిత వాస్తవాలను ప్రతిబింబించేలా కులంపై డేటాను సేకరించాల్సిన తక్షణ అవసరాన్ని రాహుల్‌గాంధీ లేవనెత్తారు. ఈ డిమాండ్ 2023లో రాయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలోనూ పునరుద్ఘాటిం చబడింది. 2019, 2024 లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోలలోనూ కులగణన అంశాన్ని కాంగ్రెస్ చేర్చింది. రెండు సార్లు చేపట్టిన భారత్ జోడో యాత్రల సమయంలోనూ కులగణన అవసరమని రా హుల్‌గాంధీ స్పష్టం చేశారు. రిజర్వేషన్, సంక్షేమం, కాలం చెల్లిన అంచనాలు లేదా ఏకపక్ష పరిమితులపై ఆధారపడి ఉండవని, వాస్తవా లపై ఆధారపడి ఉండాలని రాహుల్‌గాంధీ చెప్పారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలకు రిజర్వేషన్లు కల్పించ డానికి వీలు కల్పించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(5)ని తక్షణమే అమలు చేయాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఉన్నత విద్యలో ప్రైవేట్ సంస్థలు ఆధిపత్య పాత్ర పోషిస్తున్న ఈ యుగంలో, ఈ ప్రదేశాల నుంచి అణగారిన వర్గాలను మినహాయించడం అసమానతను మరింత తీవ్రతరం చేస్తుంది. ఆర్టికల్ 15(5) కేవలం రాజ్యాంగ నిబంధన మాత్రమే కాదు, ఇది తప్పనిసరి సామాజిక న్యాయం. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల లో ఓబీసీలు, ఈబీసీలు, దళితులు, ఆదివాసీలకు నాణ్యమైన విద్యను అందు బాటులోకి తీసుకురావాలని కాంగ్రెస్ గట్టిగా విశ్వసిస్తుంది.తెలంగాణ అనుసరించిన నమూనా భారత ప్రభుత్వం అనుకరించాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో, కుల సర్వే రూపకల్పన పౌర సమాజం, సామాజిక శాస్త్రవేత్తలు, సమాజ నాయకుల చురుకైన ప్రమేయం, సంప్రదింపులతో పారదర్శక ప్రక్రియ ద్వారా అభివృద్ధి చేయబడింది. నాలుగు గోడల మధ్య సమావేశంలా కాకుండా, ప్రజల నుంచి సేకరించిన ఇన్‌పుట్‌ల ఆధారంగా కులగణనను పూర్తి చేయాలి. విశ్వసనీయమైన, శాస్త్రీయమైన, భాగస్వామ్య నమూనాను రూపొందించడంలో ప్రభుత్వానికి సహాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తి మద్దతు అందిస్తోంది. సంప్రదింపులు, జవాబుదారీతనం, సమగ్రత విలువలను ప్రతిబింబించే చట్టాన్ని రూపొందించడంలో సహకరించేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉంది. కులగణన ప్రకియను ఆలస్యం చేయకూడదు. అన్ని రాజకీయ పార్టీల నిర్ణయా లను పరిగణలోకి తీసుకోవాలి. ఈ అం శంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలి. ప్ర భుత్వం వెంటనే అవసరమైన నిధులను కేటాయించి, జనాభా లెక్కల ప్రతి దశకు స్పష్టమైన కాలక్రమాన్ని ప్రకటించాలి.

కేంద్రం తీసుకున్న కులగణన నిర్ణ యం దేశంలో సామాజిక న్యాయానికి మొదటి అడుగు. కానీ కేంద్రం ఈ నిర్ణయాన్ని ప్రకటించిన సమయమే కాస్త అనుమానంగా ఉంది.పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన కుటుంబాలకు నేను అండగా ఉంటా. పహల్గాం బాధితులకు అమరవీరుల హోదా ఇవ్వాలి.

# అమరావతి పునః ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

**రాష్ట్రంలో కనెక్టవిటీకి కొత్త అధ్యాయం మొదలు**
**ఏపీకి గతం కంటే పది రెట్ల బడ్జెట్ కేటాయింపు**
**విశాఖలో యోగా డేకు హాజరవుతా**
**రూ.60వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన**
**రైతుల పోరాటం వల్లే అమరావతి సాధ్యమైంది: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**
**ప్రపంచస్థాయి నగరంగా అమరావతి: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

అమరావతి, మే 2 : అమరావతి ఒక నగరం మాత్రమే కాదని, ఒక స్వప్నం సాకారం కాబోతోందనే భావన కలుగుతోందని ప్రధాని నరేంద్రమోదీ ఆకాంక్షిం చారు. ఏపీ రాజధాని అమరావతి పునఃప్రారంభ పనులకు ప్రధాని మోదీ శుక్ర వారం హాజరై శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశానని, ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కావని, ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులని స్పష్టం చేశారు.వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని మోదీ పేర్కొన్నారు. స్వర్ణాంధ్రప్రదే శ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ఆకాంక్షించారు.అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని, రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందన్నారు. అమరావతి పునః నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలుపెట్టారు. దుర్గా భవానీ కొలువైన ఈ పుణ్యభూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందన్నారు. తన ప్రసంగం మధ్య మధ్య లో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు.

### ఏం చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం..

'టెక్నాలజీ నాతో మొదలైనట్టు చంద్రబాబు ప్రశంసించారు.. తాను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎ లా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా.. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ అభివృ ద్ధిని అధ్యయనం చేయించా.. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా త్వరగా పూర్తి చేయా లన్నా చంద్రబాబుకే సాధ్యం.. పెద్దపెద్ద పనుల్ని చేపట్టి పూర్తిచేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలోనే లేరు. 2015 లో ప్రజారాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా.. గతపదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది.. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది.. అమరావతిలోఅన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అం దిస్తుంది. ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారని, మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి.పవన్ కళ్యాణ్ ఇది మనం చేయాలి..మనమే చేయాలి.. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది.. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ. వేల కోట్లు సాయం చేస్తుంది.' అని ప్ర ధాని మోదీ చెప్పారు.

### ఏపీకి గతం కంటే పది రెట్ల బడ్జెట్..

ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని ప్రధాని మోదీ తెలిపారు. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుందన్నారు. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు, పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్లలోపే ఉండేదని, ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులిచ్చామని తెలిపారు. ఏపీకి గతం కంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించామన్నారు.గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించామని తెలిపారు. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించినట్టు గుర్తుచేశారు. ఏపీలో 70కిపైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందన్నారు. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందడంతోపాటు ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషి చేస్తోందన్నారు. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ. 17 వేల కోట్లు సాయం చేశామని వెల్లడించారు. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తామని, ప్రతీ ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.రక్షణరంగాన్ని బలోపేతం చేస్తున్నామని, నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్, దుర్గామాతలాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుందన్నారు. శ్రీహరి కోట నుంచి ప్రయోగించే ప్రతీ రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణమన్నారు. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదని, మన ఐక్యత కూడా అని స్పష్టం చేశారు. దీంతోపాటు విశాఖలో యూనిటీమాల్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

### యోగా డేకు హాజరవుతా..

విశాఖలో జూన్ 21న జరుగనున్న యోగా డేలో పాల్గొంటానని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. తనను ఆహ్వానించినందుకు రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. వచ్చే 50రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలన్నారు. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదని, ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువ కాదన్నారు.ఏపీ సరైన మార్గంలోనడుస్తోందని, సరైన వేగంతో ముందుకెళ్తోందని చెప్పారు. దీన్ని కొనసాగించాలని, మూడేళ్లలో




అమరావతి పనుల్ని పూర్తిచేస్తామని సీఎం చంద్రబాబు అన్నారని, ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో తాను ఊహించగలనన్నారు. అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రగతిని మార్చబోతోందన్నారు.

### వెంటిలేటర్‌పై నుంచి బయటకు వచ్చాం..

2024 ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారని, మోదీపై నమ్మకం, టీడీపీ, జనసేన కలిసి పనిచేస్తే 93 శాతం హిట్ రేట్ వచ్చిందని చంద్రబాబు చెప్పారు. తాము అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరంగాఉందన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్రం, వ్యక్తిగ తంగా ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారని తెలిపారు. ఇప్పుడిప్పుడే రికవరీ అవుతు న్నామని చెప్పారు.

### రైతుల పోరాటం వల్లే అమరావతి పునఃప్రారంభం..

రైతుల పోరాటం వల్లే అమరావతి పునఃప్రారంభమైందని సీఎం చంద్రబాబు కొని యాడారు. ఇది అందరి విజయమన్నారు. 'లాఠీదెబ్బలు తిన్నారు.. జైళ్లకు వెళ్లారు.. ఎన్నో బాధలు.. అవమానాలు..అయినా వెనకడుగు వేయలేదు.. హ్యాట్సాఫ్. ఇలాంటి ఉద్యమాన్ని నా చరిత్రలో చూడలేదు. మళ్లీ చూస్తానని కూడా నమ్మకం లేదు. రైతు ఉద్యమకారులందరికీ సెల్యూట్ చేస్తున్నా.. ఐదు కోట్ల మంది ప్రజలు నా రాజధాని అమరావతి అని చెప్పుకునేలా నిర్మిస్తాం.' అని చంద్రబాబు భావోద్వేగంతో చెప్పారు.

### ఐదు కోట్ల ప్రజల సెంటిమెంట్: సీఎం చంద్రబాబు

ఏపీ కలల రాజధాని అమరావతి నగరం మాత్రమే కాదని, ఐదుకోట్ల మంది ప్రజల సెంటిమెంట్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29వేల మంది రైతులు ఏకంగా 34 వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే దేశానికే కాదు..ప్రపంచానికే ఇదో చరిత్ర అని చెప్పారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే..గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.గతంలో మోదీని ఎప్పుడు కలిసినా చాలా ఆహ్లాదకరంగా ఉండేవారని, ఇటీవల కలిసినప్పుడు చాలా గంభీరంగా కనిపించారని గుర్తుచేశారు. పహల్గాంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న బాధలో మోదీ ఉన్నారని తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్రం తీసుకునే ప్రతిచర్యకూ అండగా ఉంటామన్నారు. సరైన సమయంలో సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారని కొనియాడారు.ప్రపంచవ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారని, మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థికవ్యవస్థ పదో స్థానంలో ఉండేదని, ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగిం దన్నారు. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందన్నారు. కులగణన చేయాలని మోదీ నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమన్నారు.

### దివిసీమ తుఫాన్‌లా అమరావతిని తుడిచేశారు: పవన్‌కల్యాణ్

అమరావతి రైతులు ఐదేళ్లుగా నలిగిపోయి, లాఠీదెబ్బలు తిన్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. గతంలో రైతులను కలిసినప్పుడు 'మా కన్నీళ్లు తుడిచేదెవరు' అని అడిగినట్టు గుర్తుచేసుకున్నారు. దేశమే తమ కుటుంబంగా ప్రధాని మోదీ భావిస్తున్నారని కొనియాడారు. దివిసీమ తుఫానులా గత ప్రభుత్వం అమరావతిని తుడిచేసిందన్నారు. ధర్మయుద్ధంలో అమరావతి రైతులే విజయం సాధించారని తెలిపా రు. రాజధాని రైతుల పోరాటానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని చెప్పారు.అమరావతి రైతుల త్యాగాలను మరిచిపోలేమన్నారు. రాజధాని నిర్మించి అమరావతి రైతుల రుణం తీర్చుకుంటామన్నారు. రైతులు భూములు ఇవ్వడం మాత్రమే కాదు, రాష్ట్రానికి భవిష్యత్‌నిచ్చారని పేర్కొన్నారు. అమరావతి ప్రపంచ స్థాయి సర్వశ్రేష్ట రాజధానిగా ఆవిర్భవిస్తుందని ఆకాంక్షించారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుతా ్వలు ఉండటం వల్ల శరవేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. భవిష్యత్‌లో మన విద్యార్థులు బెంగుళూరు, హైదరాబాద్ వలస వెళ్లరని ధీమా వ్యక్తం చేశారు.అందరం కోరుకున్నట్టు చంద్రబాబు సీఎం అయ్యారని, ఆయన పాలనా దక్షతతో అమరావతిని అద్భుత రాజధానిగా తీర్చిదిద్దుతామన్నారు. అమరావతి రాష్ట్రానికే కాదు, దేశానికే తలమానికంగా నిలుస్తుందన్నారు. అమరావతికి సహకరిస్తున్న మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవానీమాత మోదీని మరింత శక్తిమంతుల్ని చేయాలని ఆకాంక్షించారు.

### 58వేల కోట్ల ప్రాజెక్టులు ఇవి..

రూ.58వేల కోట్ల విలువైన మొత్తం 94 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. వాటిలో రాజధాని నగర సంస్థలు, జాతీయ రహదారులు, రైల్వే అప్‌గ్రేడ్, రక్షణ సంబంధిత అంశాలు ఉన్నాయి. 49వేల కోట్లతో 74 ప్రాజెక్టులకు పునాది వేశారు.వీటిలో అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు భవనాలు, న్యాయ నివాస గృహాల నిర్మాణం, 5,200 కుటుంబాలకు గృహాల నిర్మా ణం, అలాగే భూగర్భ, అధునాతన వరద నిర్వహణ వ్యవస్థలు, వరద ఉపశమన ప్రాజెక్టులు, అమరావతి అంతటా సెంట్రల్ మీడియన్లు, సైకిల్ ట్రాక్‌లు, ఇంటిగ్రేటెడ్ యుటిలిటీలతో కూడిన 1,281 రోడ్లు, నాగాయలంకలో డీఆర్‌డీవో క్షిపణి పరీక్షా కేంద్రానికి రూ.1459 కోట్లు, వైజాగ్ యూనిటీమాల్‌కు 100 కోట్లు, గుంతకల్ మల్లప్ప గేట్ రైల్ ఓవర్ బ్రిడ్జికి రూ.293కోట్లు, ఆరు జాతీయ రహదారి ప్రాజెక్టులకు రూ.3,176కోట్లు వంటి..5,028కోట్ల విలువైన తొమ్మిది కేంద్ర ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు గ్యార పాండు
- డీపీఓకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత




ఇబ్రహీంపట్నం, మే 2 ( నగరనిజం) : 20న జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గ్యారా పాండు, సీఐటీయూ జిల్లా నాయకులు పొచమోని కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మే 20న జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నామని డీపీఓకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం బరితెగించి కార్పొరేట్ మతోన్మాదులకు అనుకూలంగా పేద ప్రజలకు, కార్మికులకు వ్యతిరేక విధానాలను దూకుడుగా అమలు చేస్తుందని అన్నారు. అనేక త్యాగాలు, రక్త తర్పణలతో దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను రద్దు చేసి, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ అమలు చేయాలని మోడీ ప్రభుత్వం తహతహలాడుతుందని అన్నారు. మరోపక్క దేశ ప్రజలు కూడబెట్టుకున్న జాతి సంపదను సహజ వనరులను, ప్రభుత్వరంగ సంస్థల వాటాలను నేషనల్ మానీటైజేషన్ పైప్ లైన్ పేరుతో బడా బాబులకు, కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని విమర్శించారు. కార్మికులందరికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు ఉరితాలుగా మారే నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్మిక – ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనాలు, చట్టబద్ధ హక్కులు, ఉద్యోగ భద్రతలు కల్పించాలని కోరుతూ ఈ నెల 20 వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి దేవదాస్, జిల్లా నాయకులు నందిగామ సురేష్, శంకర్, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం



మహేశ్వరం ఎప్రిల్ 02 (నగరనిజం) పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరా లో అంతరయం ఏర్పడుతుందని మహేశ్వరం విద్యుత్ అధికారి ఏ ఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (శనివారం) కందుకూరు సబ్ స్టేషన్ కు కొత్త లైన్ల వేయుట కొరకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఇమామ్ గూడా హర్షగూడ ప్రజయ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లో అంతరయం ఏర్పడుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బెల్ట్ షాపులు నిర్వహించకుండా చర్యలు తీసుకోండి

- లేనియెడల మద్యనిషేధ కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తాం
- పంచాయతీ సెక్రెటరీ కి వినతిపత్రం అందజేసిన గ్రామ యువకుడు వత్తుల రాజేష్



మహేశ్వరం ఎప్రిల్ 02 (నగరనిజం). : గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పులిమామిడి గ్రామానికి చెందిన యువకుడు వత్తుల రాజేష్ పంచాయతీ అధికారులను కోరారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రాజు గౌడ్ కు బెల్ట్ షాపులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బెల్ట్ షాపుల నిర్వాహకులు సమయపాలన లేకుండా విచ్చలవిడిగా మద్యం విక్రయించడంతో కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల యువత చెడు వ్యసనాలకు బానిసలై ఆసుపత్రుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. ఉదయం 6 గంటల నుండి మొదలు పెడితే అర్ధరాత్రి అయినా బెల్ట్ షాపులను యదేచ్ఛగా నిర్వహించడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. దర్జాగా గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో మహేశ్వరం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు సైతం కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు గ్రామస్తులు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు.బెల్ట్ షాపులపై ఫిర్యాదు చేయడంతో గ్రామంలోని పలువురు మహిళలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు.ఏది ఏమైనా పంచాయతీ ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని గ్రామంలో బెల్ట్ షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల మహేశ్వరంలోని మద్య నిషేధ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. "మరి చూడాలి పంచాయతీ అధికారులు బెల్ట్ షాపులను తొలగించేలా చర్యలు తీసుకుంటారో లేదో,,,?"

# ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్..



చౌడాపూర్ మండల ప్రతినిధి మే 02(నగర నిజం):మండల పరిధిలోని చాకలిపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో హరిజన్ మల్కమ్మ ఇల్లు దగ్ధం అయ్యి ఇంట్లో ఉన్న బట్టలు,నిత్యావసరల సరుకులు,పూర్తిగా కాలిపోయినందునా కుటుంబ సభ్యులు ఇబ్బందుల్లో ఉన్నారు.ఇట్టి విషయం పై స్థానిక మాజీ సర్పంచ్ రాములమ్మ శేఖర్ స్పందించి బాధితులకు తన వంతు సహాయంగా 40 కిలోల బియ్యం,కుటుంబ సభ్యులకు కొత్త బట్టలు సహాయం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి.విజయ్,బాల్‌రాజ్,శ్రీనివాసులు, సుధాకర్,మాసయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చెరుకూరి యాదగిరి కుటుంబానికి అండగా ఉంటాం : బీఎస్పీ



ఇబ్రహీంపట్నం, మే 2 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నాగన్పల్లి గ్రామానికి చెందిన చెరుకూరి యాదగిరి తండ్రి చెరుకూరి గండయ్య మరణించాడు. గడుసు ప్రవీణ్ కుమార్ ద్వారా విషయం తెలుసుకున్న బీఎస్పీ నాయకులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి బీఎస్పీ అండగా ఉంటుందని తెలిపారు. మనువాద రాజకీయ పార్టీల తాయిలాలకు ఆశపడకుండా, మహనీయులు చూపిన మార్గాన్ని ఎంచుకుని, నీలిజెండా కప్పుకొని తనవంతు సమాజానికి అంబేద్కర్ ఆశయాలను పరిచయం చేయాలన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రతి బీఎస్పీ కార్యకర్తలకు బీఎస్పీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో బీఎస్పీ ముందుంటుందని తెలిపారు. కష్టాల్లో, ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు మానవతావాదులు ముందుకు రావాలన్నారు. అనంతరం చెరుకూరి యాదగిరి బీఎస్పీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గ్యార మల్లేశ్, ప్రహ్లాద్, పట్నం రమేష్ కురుమ, కుమార్, కృష్ణ, బాబు, రమణ, శ్యామ్, స్వామి, రవి, జాని, జంగయ్య, కరుణాకర్, జగన్, నర్సింహ, శ్రీహరి, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 2 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటన లో తెలిపారు. శుక్రవారం నాడు మండుటెండల వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం వంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని అన్నారు. వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారివారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసినవి, చేయకూడనివి వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం, చేనేత వస్త్రాలు ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాలకంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం వేళలోనే పనులు చేసేలా, పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానాలు, తాగునీటి వసతి అందుబాటులో ఉండే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీ.హెచ్.సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# ప్రైవేట్ వ్యక్తుల దగ్గర భూమి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ చేసుకోని మోసపోవద్దు

- మీసేవ ద్వారా వచ్చిన డాక్యుమెంట్ల కే భూమి రిజిస్ట్రేషన్
- మీడియా సమావేశంలో దేవరకద్ర తహసిల్దార్ కృష్ణయ్య



మే 2,(నగరనిజం ప్రతినిధి)రైతులు తమ భూములను రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన మీసేవ కేంద్రాల ద్వారానే స్లాట్ బుకింగ్ చేసుకొని తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దేవరకద్ర తహసిల్దార్ కృష్ణయ్య సూచించారు.శుక్రవారం మీడియా సమావేశంలో తహసిల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ భూభారతి 2025 చట్టం ప్రకారం రైతులు మీసేవ ద్వారా మాత్రమే స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించి మోసపోవద్దని అలాగే ప్రైవేటు వ్యక్తుల నుండి తయారు చేసిన డాక్యుమెంట్లకు రిజిస్ట్రేషన్ చేయమని తాహసిల్దార్ కృష్ణయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# గుట్ట మండలంలో ఇక టాస్కా గ్రామ కమిటీలు

- గౌరాయిపల్లి, సాధువెల్లి గ్రామాల్లో టాస్కా ఫ్లెక్సీల ఆవిష్కరణ
- మంచి నాయకత్వంతోనే వయోజనులకు ప్రయోజనం
- జయ మోహనా చార్య ప్రసంగాన్ని ఆసక్తి గా విన్న ఆయా గ్రామ వృద్ధులు



యాదగిరిగుట్ట మే 2 : వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను, ప్రయోజనాలను అందించి, వయోజనులు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపేలా చూడాలన్నదే టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ) ఆశయమని యాదగిరిగుట్ట మండల టాస్కా అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య అన్నారు. మండలంలోని గౌరాయిపల్లి, సాధువెల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయా గ్రామాల వయోజనులతో కలిసి టాస్కా ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయమొహనా చార్య మాట్లాడుతూ త్వరలో టాస్కా గ్రామ కమిటీలను వేస్తామని, సేవే లక్ష్యంగా నిస్వార్ధంగా పనిచేసే వారికి కమిటీలో ప్రాధాన్యం ఉంటుందన్నారు.

**గ్రామాల్లో టాస్కా ఆశయాలకు జేజేలు**

టాస్కా నిస్వార్థ సేవల పట్ల గ్రామీణుల్లో ముఖ్యంగా వయో వృద్ధుల్లో అవగాహన ఏర్పడుతోంది.గౌరాయిపల్లి ఫ్లెక్సీ ఆవిష్కరణ లో డోకి చంద్రయ్య, క్షేవల్ల మల్లయ్య, భైర మహాదేవులు, నంగునూరు మల్లేశం, కల్లూరి మల్లారెడ్డి, బి యాదమ్మ తదితర వయోజనుల పాల్గొన్నారు. సాధువెల్లి లో పులుగం దశరథ, సప్పిడి సత్యనారాయణ, బేతి విశ్వనాథం, చీర మల్లారెడ్డి, ములుగు బిక్షపతి, ఈరోళ్ళ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నృసింహుని దేవాలయంలో తిరు నక్షత్ర మహోత్సవం





యాదగిరిగుట్ట మే 2 (నగర నిజం న్యూ స్) : తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ఉదయం వైభవముగా శ్రీ జగద్గురు రామానుజాచార్య తిరునక్షత్ర మహోత్సవము వైభవంగా నిర్వహించారు. దేవాలయము లో ప్రబంధ అధ్యాపకులచే సేవాకాలం గావించారు. సాయంత్రం రామానుజాచార్య ఆళ్వార్ సేవతో పురవీధుల్లో ప్రబంధ పారాయణంతో పురప్పాట్టు కనుల విందుగా నిర్వహించారు.

# ప్రజా సమస్యలు ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయా?!

- విపక్షాలపై విమర్శలు గుప్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట మే 2 ( నగర నిజం న్యూ స్): హైదరాబాద్ లోని సిఎల్పీ మీడియా పాయింట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత కు తెలంగాణ రాష్ట్రం పైన ఇప్పటికైనా సోయి వచ్చింది...కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కవిత నిజాలు మాట్లాడారు..సామాజిక తెలంగాణ ఇంకా రాలేదని కవిత వ్యాఖ్యానించింది..రాష్ట్ర తలసరి ఆదాయం కవితకు ఇప్పుడు గుర్తుకు వచ్చింది...10 ఏళ్ల లో తన తండ్రి కేసీఆర్ చేసిన తప్పులు, అప్పులు ను కవిత ఏ నాడు ఎత్తి చూపించలేదు...10 ఏళ్లు రైతు బంధు పైన కవిత మాట్లాడలేదు...నిజమైన రైతులకు రైతు బంధు అందడం లేదని ప్రతిపక్షంగా ఆ నాడు కాంగ్రెస్ మొత్తుకుంది అని ఆయన గుర్తు చేశారు.భూమి లేని వారికి సాయం చేయాలని మేం ఆ నాడు అడిగితే పట్టించుకోలేదు...మా ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సాయం అందిస్తోంది..పందికొక్కుల్లా పది ఏళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్నారు.. అప్పుడు కవిత కు సోయి రాలేదు..ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రులు అన్ని మీ సామాజిక వర్గం దగ్గర ఉన్నప్పుడు కవితకు సామాజిక న్యాయం గుర్తుకు రాలేదా..? సామాజిక తెలంగాణ కోసం కులగణన చేస్తుంటే మీ నాన్న, అన్న ఎందుకు సర్వేలో పాల్గొనలేదు..? 10 ఏళ్లలో కార్మికులకు కవిత ఎందుకు అండగా నిలబడలేదు..? ఆర్టీసీ కార్మికులు 50 రోజులు సమ్మె చేసి 30 మంది చనిపోతే ఎందుకు కవిత ఆ నాడు స్పందించలేదు..? కల్వకుంట్ల కుటుంబంలో తగాదాలు వచ్చి తన ప్రాధాన్యం తగ్గిపోవడం వల్లనే కవిత ఇప్పుడు మాట్లాడుతోంది..అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్ ను కవిత ప్రశ్నిస్తే రాష్ట్రం ఇంకోలా ఉండేది...ఇప్పటికైనా కవిత కళ్లు తెరిచి మాట్లాడుతున్నందుకు సంతోషం...కేసీఆర్ హయాంలోని తప్పులను ఇంకా బయటపెట్టి కవిత తెలంగాణ ప్రజల రుణం తీర్చుకోవాలి..కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కులగణన పైన సోయి లేకుండా మాట్లాడుతున్నాడు..కాంగ్రెస్ గురించి తన స్థాయి ని తగ్గించుకుని కిషన్ రెడ్డి మాట్లాడుతున్నాడు.కులగణన చేయాలని ప్రధాని మోదీ నిర్ణయించడంతో తెలంగాణ బీజేపీ నేతలకు దిమ్మతిరిగిపోయింది..రేవంత్ రెడ్డిని ప్రధాని మోదీ హీరో చేశారు.. అందుకే బీజేపీ నేతలు బాధపడుతున్నారు..కులగణన తో దేశంలోనే రేవంత్ రెడ్డి హీరోలా నిలబడటాన్ని బీజేపీ నాయకులు ఈ జీర్ణించుకోలేకపోతున్నారు..బీసీ బిల్లు ను గవర్నర్ ఆమోదించి రాష్ట్రపతికి పంపడం మా తొలి విజయం అని అన్నారు.

# టాస్కా అవగాహనతో వృద్ధుల్లో ధీమ

- ఎండలను సైతం లెక్కచేయక గుట్ట టాస్కా బృందం ప్రచారం
- వంగపల్లి, తాల్లగూడెం గ్రామ వృద్ధుల్లో కనిపించిన అవగాహన
- అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య సారథ్యంలో జోరు పెంచిన టాస్కా



యాదగిరిగుట్ట, మే2 (నగర నిజం న్యూస్ ):: ఒక అంచనా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 55 వేల మంది వయోజనులున్నారని, వారందరినీ టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) గొడుగు కింద కు చేర్చి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను చట్ట పరంగా పరిష్కరించడంతో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారి దరిచేర్చడమే టాస్కా ఉద్దేశ్యమని యాదగిరిగుట్ట మండల టాస్కా అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య అన్నారు. గురువారం డాక్టర్ రాగి సహదేవ్, నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్ తదితర సభ్యులతో కలిసి వంగపల్లి, తాల్లగూడెం గ్రామాల్లో వయోజనులతో కలిసి టాస్కా ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. పోస్టర్లను అతికించారు.వంగపల్లి అవగాహన కార్యక్రమం లో మదర్ డెయిరీ డైరెక్టర్ కల్లేపల్లి శ్రీశైలం, కానుగు బాలరాజు, మంగళగిరి రవి చందర్, నర్సింగ్ రావు, బి భద్రయ్య, కిష్టయ్య, పి వెంకటేశం తదితరులు పాల్గొనగా... తాళ్ళగూడెం గ్రామంలో సుదగాని బలరాములు, లగ్నాల మైసయ్య, బత్తిని ఆంజనేయులు, కొమ్మగాని చంద్రయ్య, ఏదులకంటి దాసు, ర్యాకల వెంకటేష్, సుదగాని నాగేష్, బాలచందర్, బి కిష్టయ్య, బి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

**ఉచిత వృద్ధాశ్రమం పై ఆసక్తి**

మండల కేంద్రమైన యాదగిరిగుట్ట లో ప్రభుత్వ పరంగా 150 పడకల ఉచిత వృద్ధాశ్రమం నిర్మించాలని, ఉచిత వైద్య సహాయం అందించాలని, టాస్కా భవనం నిర్మించాలన్న అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య విజ్ఞప్తి పట్ల ఆయా గ్రామ వయోధికుల్లో ఆనందం వ్యక్తం అయ్యింది. నిస్వార్థంగా టాస్కా చేస్తున్న కృషిని ఆయన వివరిస్తూ ఐకమత్యమే మహా బలం అన్నారు. త్వరలో జిల్లా నాయకులతో కలిసి వచ్చి టాస్కా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడతా మన్నారు.

# చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్
- ఆరుట్ల గ్రామంలో చలివేంద్రం ప్రారంభం



ఇబ్రహీంపట్నం, మే 2 ( నగరనిజం ) : బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో శ్రీ భవాని మొబైల్ షాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత కొంతకాలంగా ప్రతి ఏడాది వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బాటసారుల, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యువత స్వయంగా ఉపాధి కొనసాగిస్తూనే సొంత ఆలోచనలతో ముందుకు పోవాలని కోరారు. వేసవిలో ప్రజలందరికీ త్రాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉంటుందని తెలిపారు. చలివేంద్రాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఇలాంటి చలివేంద్రాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. అనంతరం శ్రీ భవాని మొబైల్ షాప్ నిర్వహకులు నూకం లింగం – శిరీష కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం అందరికీ మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం రాము, జిల్లా నాయకులు రఘుపతి, వినోద్, జంగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావాలి బుగ్గరాములు, జంగయ్య గౌడ్, శ్రీను, రవి, శివ, అశోక్, సీతయ్య, శేఖర్, యాదగిరిరెడ్డి, దశరథ, భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు పాలాభిషేకం,సంబురాలు లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: మే 2, ( నగర నిజం ప్రతినిధి ): కేంద్ర క్యాబినెట్ జనఘననతో పాటు కులఘనన కూడా చేయాలని ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఇది ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విజయం, కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వ విజయంగా సంబురాలు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో దేశ వ్యాప్తంగా కులఘనన చేపట్టాలని డిమాండ్ చెయ్యడం, తెలంగాణలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు అడుగడుగునా ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గం రాహుల్ గాంధీ ఆశయాలను సాధించాలన్న కృతనిశ్చయంతో, రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కులఘనన చేపట్టి క్యాబినెట్ ఆమోదం తెలిపి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిణీ విషయం తెలిసిందే.ఈ పరిణామాలు పరిగణలోకి తీస్కొని ఈ రోజు జిల్లా కేంద్రం లో పెద్దఎత్తున సంబరాలు చేపట్టారు. లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ,మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు పాలాభిషేకం మరియు టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ ఎం ఎల్ ఏ నాయిని.రాజేందర్ రెడ్డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాల్ల.దుర్గ ప్రసాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అనిల్ పాలేరు నియోజకవర్గ ఇంచార్జి శ్రీనివాస్ ,మాజీ ఏం ఎల్ సి పొట్ల.నాగేశ్వర్ రావు అనుబంధ సంఘాల నాయకులు కార్పొరేటర్లు మహిళ నాయకురాళ్ళు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



ఖమ్మం: మే 2, ( నగర నిజం ప్రతినిధి):రాహుల్ గాంధీ పోరాట పలితమే కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న దేశవ్యాప్త జనగణన మరియు కులగణన అంటూ కూసుమంచి మండల కేంద్రంలో రాజీవ్ చౌక్ వద్ద రాహుల్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. గౌరవ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై రాజీవ్ చౌక్ లో సంబరాలు చేశారు. టపాసులు కాల్చి, రాజీవ్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జనగణన తో పాటు కుల గణన చేయాలని రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేశారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర కేబినెట్ దేశంలోనే తొలిసారి కులగణన చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింద

## నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్‌లో తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు



ఖమ్మం: మే 2, ( నగర నిజం ప్రతి నిధి):నేలకొండపల్లి లో గత అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి మార్కెట్ లో ఆరబోసిన ధాన్యం కొంతమేర తడిచిపోయింది.దీంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు తడిచిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు.రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.రైస్ మిల్లులలో కాళీ లేకపోవడంతో కొనుగోలు చేసిన ధాన్యం తరలించడం లో కొంత జాప్యం జరిగిందని ఆయన అన్నారు.ధాన్యం రైతులు పడుతున్న ఇబ్బందిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం తో ఆయన ఉన్నత అధికారులతో మాట్లాడి ధాన్యం తరలించేందుకు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.రెండు మూడు రోజుల్లో మార్కెట్ లో కాటాలు వేసిన ధాన్యం మొత్తం మిల్లులకు వెళుతుందని సీతారాములు చెప్పారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని తడిచిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తారని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలోమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్,కాంగ్రెస్జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు,నల్లాని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని, కలెక్టర్ జితేష్ వీ పాటిల్.

- పాల్గొన్న రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు,టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు .





ఖమ్మం: మే 2, ( నగర నిజం ప్రతినిధి ):కొత్తగూడెం : జిల్లా క్రీడశాఖ ఆధ్వర్యంలో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ లు ప్రారంభమయ్యాయి. కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కలెక్టర్ జితేష్ వీ పాటిల్ ప్రారంభించగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెంలో క్రీడాకారుల కోసం కలెక్టర్ చేస్తున్న కృషి మర్చిపోలేమని, ఈ సమ్మర్ క్యాంప్ లను ఉపయోగించుకొని క్రీడాకారులు మరింత మెరుగవ్వాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణిస్తున్న క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని జిల్లాకు పేరు తేవాలని అన్నారు. గతంలో 14 క్యాంపులు ఉండగా ఈసారి 35 క్యాంప్ లు ఏర్పాటు చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎం ఎస్ చైర్మన్ కొత్వాల.శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా డీవైఎస్ఓఎం పరంధామరెడ్డి జిల్లా స్పోర్ట్స్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ సుజాత పలువురు కోచ్ లు అధికారులు అనధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# "ప్లాస్టిక్స్ ఇన్నోవేషన్‌లో కొత్త దశ"

- షంషాబాద్ సమీపంలో తెలంగాణకు రానున్న రెండో ప్రత్యేక ప్లాస్టిక్స్ పార్క్
- టీజీఐఐసీ వైస్ చైర్మన్ ఎండి, డా. ఈ. విష్ణు వర్ధన్ రెడ్డి
- అనే థీమ్‌తో తాప్మా పాలిమర్స్ పై ఒక రోజు కాన్ఫరెన్స్



హైదరాబాద్, మే 2, (నగరనిజం న్యూస్ )తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్లాస్టిక్స్ పరిశ్రమకు ప్రాతినిధ్యం వహించే ప్రముఖ వాణిజ్య సంఘం తెలంగాణ అండ్ ఆంధ్రా ప్లాస్టిక్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (తాప్మా) శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో తన ప్రముఖ కార్యక్రమం పాలిమర్స్ కాన్ఫరెన్స్ 2025 4వ ఎడిషన్‌ను నిర్వహించింది."స్మార్ట్, సస్టైనబుల్, స్పెషలైజ్డ్: ప్లాస్టిక్స్ ఇన్నొవేషన్‌లో కొత్త దశ" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కాన్ఫరెన్స్‌లో దేశవ్యాప్తంగా 250 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాస్మోస్ ఫిలిమ్స్ లిమిటెడ్, కోఫ్లీ ప్రింటింగ్, డిఐసి ఇండియా లిమిటెడ్, విండ్మోలర్ హోల్షెర్ తదితర ప్రముఖ సంస్థలు పాల్గొన్నాయి.డా. ఈ. విష్ణు వర్ధన్ రెడ్డి, తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ అతిథిగా ఈ కాన్ఫరెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాస్టిక్స్ రంగంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న బలమైన నిబద్ధతను హైలైట్ చేస్తూ, తెలంగాణ దక్షిణ భారతదేశంలో అతిపెద్ద పాలిమర్స్ హబ్‌గా నిలిచిందని పేర్కొన్నారు. షంషాబాద్ ఎయిర్‌పోర్ట్ దక్షిణ భాగంలో రెండో ప్రత్యేక ప్లాస్టిక్స్ పార్క్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. "మేము స్థలాన్ని ఖరారు చేసే ప్రక్రియలో ఉన్నాం. డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా ఈ విస్తరణను పరిశ్రమతో చర్చించి చేపడుతున్నాం" అని తెలిపారు.అలాగే, ప్రతి జిల్లాలో 'మహిళాశక్తి ఇండస్ట్రియల్ హబ్స్' ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం ఇవ్వడంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా ఆయన వివరించారు. తెలంగాణను సర్క్యులర్ ఎకానమీ (పునర్వినియోగ ఆర్థికవ్యవస్థ) కేంద్రంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు.ఆల్ ఇండియా ప్లాస్టిక్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ అనిల్ రెడ్డి వెన్నం భూమి ధరల పెరుగుదలపై ఆందోళనకు స్పందనగా, డా. రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ పార్కుల్లో భూమి ధరలను 50% ఆక్యుపెన్సీ వరకు ఫ్రీజ్ చేస్తామని హామీ ఇచ్చారు. సూక్ష్మ, మధ్య, చిన్న తరహా కంపెనీలకు మద్దతుగా ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్లు మరియు ప్లగ్-అండ్-ప్లే ఫెసిలిటీలను సబ్సిడీ ధరల లో అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. ఇలాంటి మూడు యూనిట్లు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.అదనంగా, తెలంగాణలో మొట్టమొదటి డ్రై పోర్ట్‌ను మానోహరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఇది పీపీపీ(పబ్లిక్, ప్రయివేట్ అనుబంధం తో) మోడల్‌లో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయబడుతుంది. ఇంకా రెండు డ్రై పోర్ట్స్ ప్రణాళికలో ఉన్నాయని తెలిపారు. అనిల్ రెడ్డి వెన్నం మాట్లాడుతూ, పాలిమర్స్ పరిశ్రమ జిడిపి వృద్ధిని ప్రతిబింబించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అది స్థిరమైన వృద్ధిని సాధించలేకపోతుందని అన్నారు. "2024-25లో పాలిమర్ వినియోగం 20.4 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది, ఇది గత సంవత్సరం కంటే కేవలం 4% పెరుగుదల మాత్రమే. ధరలు కోవిడ్‌కు ముందు కంటే తక్కువగా ఉన్నాయి మరియు దేశీయ ముడి పదార్థాల తయారీదారులు స్థానిక పరిశ్రమకు సరైన మద్దతు ఇవ్వడం లేదు" అని చెప్పారు.అలాగే, ప్రభుత్వాన్ని కోరుతూ, ప్రత్యేక ప్లాస్టిక్స్ రీసైక్లింగ్ పార్క్ స్థాపనతో పాటు 500 ఎకరాలు %టూప్మాహీూ% అభివృద్ధికి కేటాయించాలని కోరారు.%టూప్మాహీూ% అధ్యక్షుడు నరేంద్ర బాల్డ్వా స్వాగత ప్రసంగంలో మాట్లాడుతూ, స్థిరత్వం, పునర్వినియోగం, ఆధునిక పదార్థాలపై దృష్టి పెట్టిన ఇన్నొవేషన్ ఇప్పుడు పరిశ్రమలో కీలకం అని తెలిపారు. తెలంగాణ పారిశ్రామిక అనుకూల విధానాలను కలిగివుందని అన్నారుకాన్ఫరెన్స్ చైర్మన్ మిస్టర్ శివ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, పర్యావరణం మరియు స్థిరత్వం పరిశ్రమ మార్పుల్లో కీలక పదాలు అని అన్నారు. "తెలంగాణ అటవీ విస్తీర్ణం 24%, ఇది దేశ సగటు 21.71% కంటే ఎక్కువ ం ఇది పర్యావరణ పరంగా గొప్ప లాభం" అని అన్నారు.కాన్ఫరెన్స్‌లో మూడు టెక్నికల్ సెషన్లు మరియు ప్యానెల్ చర్చలు నిర్వహించబడ్డాయి. ఇవి పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రధాన అంశాలపై చర్చించాయి.ఇతర ముఖ్య ప్రతినిధులలో ప్రేమ్ కంకారియా (అడ్వైజర్), చక్రవర్తి (ప్యానెల్ చైర్), కమ్లేష్ గుప్తా (సెక్రటరీ, టాప్మా) మరియు రాహుల్ అగర్వాల్ (కాన్ఫరెన్స్ కో-చైర్మన్) పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం సైనిక్ పాఠశాల విద్యార్థులకు శాపం

## శ్రీ రంగ వరం మాజీ సర్పంచ్ కోర్వి పోచయ్య


Sainik School Korukonda
सैनिक स्कूल कोरुकोंडा
(under Ministry of Defence)
(अंडरमिनिस्ट्रीऑफडिफेन्स)
Dist. Vizianagaram (A.P)
डिस्ट : विजयनगरम
Pin : 535214

Phone / फोन: 08922-246150
Fax / फैक्स: 08922-246150
E-mail : sskorukonda@sainikschoolsociety.in
Website : www.sainikschoolkorukonda.org

Ref.No. SSK/1251/MO/EE/2025-26 — 30 Apr 2025

PRESS RELEASE

CLARIFICATION ON ELIGIBILITY FOR HOME STATE CATEGORY ADMISSION TO SAINIK SCHOOLS KORUKONDA AND KALIKIRI FOR CANDIDATES FROM TELANGANA STATE

1. In accordance with the communication received from the Sainik School Cell, Ministry of Defence, Government of India the eligibility criteria for admission of Telangana domicile candidates under the Home State category to Sainik School Korukonda and Sainik School Kalikiri, both located in the state of Andhra Pradesh, have been revised. Effective from the academic session 2025-26, candidates from the state of Telangana will no longer be eligible for admission under the 67% seats reserved for the Home State category in the aforementioned Sainik Schools.

2. Going forward, Telangana domiciled candidates will be considered only under the 33% seats reserved for the Other State category. This clarification is being issued to inform and guide all stakeholders, especially parents and guardians in Telangana, who are seeking admission for their wards in Sainik Schools Korukonda and Kalikiri commencing academic year 2025-26.

3. Issued in public interest.

(एस एस शास्त्री)
(S S Shastri)
ग्रुप कैप्टन /
Group Captain
प्राचार्य / Principal



మేడ్చల్ మే 2( నగర నిజం)తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి అయినందున విభజన చట్టం ప్రకారం మన తెలంగాణ రాష్ట్రం యందు అప్పటి టి.ఆర్.ఎస్,ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడినటువంటి సైనిక్ పాఠశాల వరంగల్, కరీంనగర్ ల లో పాఠశాల నిర్మాణాలు చేపట్టకపోవడం తో 2025-2026 నుండి తెలంగాణ విద్యార్థులను కోరుకొండ,కలికిరి సైనిక్ పాఠశాల ల యందు స్థానికేతరులుగా గుర్తిస్తూ సైనిక్ పాఠశాల సొసైటీ ( మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ ) వారు ఉత్తర్వులు జారీ చేయడం తో. నేషనల్ డిఫెన్స్ అకాడమీ లో చేరి ఉన్నతమైన డిఫెన్స్ అధికారులుగా దేశానికి ఉపయోగపడే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన ప్రభుత్వాలు సిగ్గుపడాలని,పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారుఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమ స్వార్థం వీడి తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తొందరగా సైనిక్ పాఠశాలలు ఏర్పాటు చేసి మన విద్యార్థులకు డిఫెన్స్ లో ఉన్నతమైన అధికారులుగా అవకాశం లభించేలా చూడాలని సైనిక్ స్కూల్ పేరెంట్స్ వూటుకూరి మల్లేశం, శ్రీరంగవరం మాజీ సర్పంచ్ కొర్వి పోచయ్య ముదిరాజ్, బాపురెడ్డి, బుస్స శ్రీనివాస్ గుప్త, అడ్వకేట్ సత్యనారాయణ, అడ్వకేట్ రాజశేఖర్ రెడ్డి, బి.నాగేష్ తోపాటు తదితరులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# ఎమ్మెల్యే జీయంఆర్ జన్మదినం సందర్భంగా ఉచిత మెగావైద్య శిబిరం



- ప్రజలు వినియోగించుకోవాలి-
- కాంగ్రెస్ నాయకులు కోన రాజశేఖర్

మే 2,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలో ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు జికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జిఎంఆర్ పుట్టినరోజు సందర్భంగా అపోలో, యశోద అమోర్,ఎస్వీఎస్ హాస్పిటల్స్ సౌజన్యంతో జనరల్ మెడిసిన్ జనరల్ సర్జరీ గుండెకు సంబంధించిన సమస్యలు,చెవి, ముక్కు,గొంతు సమస్యలు,మోకాల మరియు కీళ్ల నొప్పుల సమస్యలు దంత సమస్యలు తదితర వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అలాగే రక్తదానం శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగనను కాపీ కోడ్తున్న కేంద్ర ప్రభుత్వం

- "తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్"




మొయినాబాద్ , మే02(నగర నిజం): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన కుల గణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించిన కులగణన దేశానికే ఆదర్శమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి కుల గణన చేపడితే ఓర్వలేక బీజేపీ మంత్రి కిషన్రెడ్డి, ఎంపీలు అర్థం లేని మాటలు మాట్లాడడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్గాంధీ కామారెడ్డిలో నిర్వహించిన జోడో యాత్రలో కుల గణన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇందులో భాగంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. బీసీలకు 32 శాతం ఉన్న రిజర్వేషన్లకు 23 శాతానికి తగ్గించిన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి అసెంబ్లీలో తీర్మాణం చేయించారన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేయడంతోనే కేంద్రం దిగి వచ్చి కుల గణన చేసేందుకు నిర్వహించిందన్నారు. తెలంగాణలో కుల గణన విషయంపై కేంద్ర మెచ్చుకుంటే తెలంగాణలో గెలిచిన ఎంపీలు రాదంతరంగా మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణలో కుల గణన సర్వే సక్రమంగా లేదని ఆరోపించడం మానుకోవాలని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కృషి చేస్తే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

# రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా గౌర బీరప్ప



చౌటుప్పల్ మే 2 (నగర నిజం) : రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ ఎల్ డి) పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన గౌర బీరప్ప నియమితులయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నాపై నమ్మకంతో నన్ను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో స్కాలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా విశ్వవిద్యాలయాల సమస్యల పైన అనేక రకాల పోరాటాలు చేశానని తెలిపారు. అంతే కాకుండా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశానని అన్నారు. చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా ఉన్నానని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆహ్వానం మేరకు గత గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కోఆర్డినేటర్ గా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశానని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోని పెద్దలు పట్టించుకోకపోవడం, ప్రాధాన్యతను ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీని విడాల్సి వచ్చిందని అన్నారు. రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ ఆహ్వానం మేరకు ఆర్ ఎల్ డి పార్టీలో చేరానని తెలిపారు. నన్ను గుర్తించి నాకు రాష్ట్ర అధికార ప్రతినిధి గా, జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లాలోని అన్ని మండలాలలో, గ్రామాలలో కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

- అర్హులైన వారినే ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయాలి
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- మే 4న జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లను చేయాలి
- పరీక్షా కేంద్రాలలో ఓఆర్ఎస్, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలి
- భూభారతి చట్టం కింద వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించాలి
- నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాటు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్లకు సీఎస్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాలు
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్

ఇబ్రహీంపట్నం, మే 2 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్పిలతో రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టా ఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని, ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓఆర్ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు. పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటి వరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు మాట్లాడుతూ... భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని, 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో 19 కేంద్రాలలో మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు జరగకుండా ప్రశాంతగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. 19 కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, సంబంధిత అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లాస్థాయి సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, ఆర్డీఓలు చంద్రకళ, జగదీశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనంత్ రెడ్డి, పిడి హౌసింగ్ ధరావత్ చంప్లా నాయక్, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, ఏడి సర్వే లాండ్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో గుండెపోటుతో ప్రయాణికులు మృతి

- మృతుడు జార్కండ్ కు చెందిన ఆజాద్ గా గుర్తించిన ఎయిర్పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీసులు
- ఉన్నత చదువుల కోసం కూతుర్ని కర్ణాటక పంపించడానికి వచ్చిన ఆజాద్
- విమానం దిగాక అరైవల్ ర్యాంపు వద్దకు కుప్పకూలిన ఆజాద్





రాజేంద్రనగర్, మే 2(నగరనిజం ప్రతినిధి): కన్న కూతురిని ఉన్నత చదువులు చదివించాలని ఎన్నో కలలు కన్నాడు. ఉన్నత చదువుల కోసం కర్ణాటక రాష్ట్రం బీదర్ ప్రాంతంలోని ప్రముఖ యూనివర్సిటీలో చేర్పించడానికి తోడుగా విమానంలో హైదరాబాద్ వచ్చాడు...బట్ విధి వంచించడంతో అర్ధాంతరంగా గుండెపోటుతో తనువు చాలించాడు. మృతుడు ఝూర?ండ్ రాష్ట్రానికి చెందిన ఆజాద్ గా పోలీసుల గుర్తించారు.దీంతో ఆ కూతురు కన్నతండ్రి మృతదేహం పై పడి గుండెలవిసేలారోధించింది.తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. శంషాబాద్ విమానాశ్రయం ఔట్ పోస్ట్ ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జార?ండ్ రాష్ట్రానికి చెందిన మృతుడు ఆజాద్ కేంద్ర బొగ్గు గనుల శాఖలో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే ఆజాద్ కూతురు తల్సత్ నస్రీన్ కర్ణాటక రాష్ట్రం లోని బీదర్ వద్ద షహీన్ యూనివర్సిటీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతోంది. ఈ నేపథ్యంలో కూతురిని కళాశాలలో వదిలేందుకుగాను ఆజాద్ ఇండిగో విమానంలో రాంచీ నుండి హైదరాబాద్ బయలుదేరాడు. అయితే శంషాబాద్ విమానాశ్రయంలో విమానం దిగిన తండ్రి కూతురు... బయటకు వచ్చారు. అయితే కొద్ది దూరం నడుచుకుంటూ వచ్చిన ఆజాద్ అరైవల్ ర్యాంపు వద్దకు చేరుకోగానే ఉన్నట్లుండి గుండెపోటుతో కుప్పకూలిపోయాడు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# శ్రీ చైతన్య విద్యాసంస్థల ఘన విజయాన్ని పురస్కరించుకొని వనస్థలిపురంలో ర్యాలీ




వనస్థలిపురం / నగరనిజం: తెలంగాణ 10వ తరగతి ఫలితాలలో స్టేట్ టాప్ మార్కులు 594/600 సాధించిన శుభానివేదికను మరియు వనస్థలిపురం బ్రాంచ్ టాప్ మార్కులు 586/600 సాధించిన విజయాన్ని పురస్కరించుకొని 2025 మే 2వ తేదీన వనస్థలిపురం శివార్లలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.శ్రీ చైతన్య పాఠశాల ఏ.జీ.ఎం. టి. సతీష్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరగ్గా, విద్యార్థుల ప్రతిభ, సాధన, విజ్ఞానానికి శ్రీ చైతన్యే నిలయమని, రాష్ట్రవ్యాప్తంగా ఆ స్థాయికి చేరిన ఏ ఇతర విద్యాసంస్థ లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు అల్లరిమాటలకెల్లా సహకారం అందించడంలో శ్రీ చైతన్య ముందుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.లుగా వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, హై స్కూల్ జోనల్ కో–ఆర్డినేటర్ జితేందర్, ప్రైమరీ జోనల్ కో–ఆర్డినేటర్ కామేశ్వరి, ప్రీ–ప్రైమరీ జోనల్ కో–ఆర్డినేటర్ ప్రీతి, వనస్థలిపురం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, డీన్ మహేష్, ఏ.ఓ. మల్లేష్, సి–బ్యాచ్ ఇంచార్జ్ రమేష్, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, సహాయక సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.విద్యార్థుల విజయాన్ని పంచుకుంటూ, విద్యాశాఖలో శ్రీ చైతన్య విజయవీణ మోగిస్తున్నదనే సందేశాన్ని ఈ ర్యాలీ స్పష్టంగా తెలియజేసింది.

# సత్య హరిచంద్ర స్మశాన వాటిక నూతన కమిటీ అధ్యక్షుడిగా తాండ్ర రమేష్ నియామకం



సికింద్రాబాద్ / నగరనిజం: సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అడ్డగుట్ట డివిజన్ నార్త్ లాలాగూడ సత్య హరిచంద్ర స్మశానవాటిక నూతన కమిటీ అధ్యక్షుడిగా తాండ్ర రమేష్ నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ చేతుల మీదుగా ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మశానవాటికలో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు.ఇది తనకు దక్కిన గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని, ఈ బాధ్యతను కర్తవ్యబుద్ధితో నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని తాండ్ర రమేష్ పేర్కొన్నారు. తనను ఈ పదవికి నియమించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ,లింగాన్ని ప్రసన్న లక్ష్మి, కార్పొరేటర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సహకారంతో స్మశానవాటిక అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# నేడు బండరావిరాల, బాచారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

హయత్ నగర్ / నగరనిజం: హయత్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా బండ రావిరాల, బాచారం గ్రామాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు నేడు ప్రారంభించనున్నారు. ఉదయం 10.30 గంటలకు బండ రావిరాల గ్రామంలో, అనంతరం ఉదయం 11.30 గంటలకు బాచారం గ్రామంలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిర్దేశిత ధరలకే విక్రయించేందుకు ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడనున్నాయని సంఘం తెలిపింది. రైతులు ఇబ్బందులు పడకుండా సరళమైన విధానంలో ధాన్యం కొనుగోలు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, సంఘ సభ్యులు హాజరుకానున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని హయత్ నగర్ సహకార సంఘం కోరుతోంది.

# రంగా రెడ్డి జిల్లా కోహెడ గ్రామంలో భూమి వివాదం ఉద్రిక్తం





రంగా రెడ్డి జిల్లా / నగరనిజం: రంగా రెడ్డి జిల్లా అబ్దుల్లాపుర్మేట్ మండలంలోని కోహెడ గ్రామ రెవెన్యూలో సర్వే నెంబర్ 951, 952లో ఉన్న 7.28 ఎకరాల భూమిని కేంద్రంగా భూమి యజమానులు, సంరెడ్డి బాల్ రెడ్డి మధ్య 2014 నుంచి సివిల్ కోర్టులో వివాదం కొనసాగుతోంది.ఈ భూమిలో సంరెడ్డి బాల్ రెడ్డి నిర్మించిన కాంపౌండ్ వాల్, ఫామ్ హౌస్, షెడ్లను 2025 ఫిబ్రవరి 16న హైడ్రా అధికారులు తొలగించారు. దీనిపై స్పందించిన సంరెడ్డి బాల్ రెడ్డి 2025 ఫిబ్రవరి 19న హైకోర్టును ఆశ్రయించి, పోలీసు, హైడ్రా, రెవెన్యూ శాఖలు జోక్యం చేసుకోకూడదని ఆదేశాలు పొందారు.ఇక ప్లాట్ యజమానులు 2025 మార్చి 28న ఎల్బీ నగర్‌లోని మొదటి అదనపు సీనియర్ సివిల్ కోర్టులో పర్పెచువల్ ఇంజక్షన్ ఆర్డర్ పొందారు. తమకు కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని చెబుతూ, ఫ్లాట్స్ వద్దకు వెళ్లేందుకు హయత్ నగర్ పోలీసులను సంప్రదించగా, పోలీసు ప్రొటెక్షన్‌కు సంబంధించి హైకోర్టు నుండి ప్రత్యేక ఆదేశాలు లేకపోవడంతో సహాయం చేయలేమని పోలీసులు తెలిపినట్టు సమాచారం.అయినప్పటికీ, 2025 మే 1న మధ్యాహ్నం 12 గంటల సమయంలో దాదాపు 20 మంది ప్లాట్ యజమానులు జెసిబి సహాయంతో భూమిని శుభ్రం చేయడానికి వెళ్లగా, అక్కడ సంరెడ్డి బాల్ రెడ్డి, సంరెడ్డి దిలీప్ రెడ్డి, శీలం శ్రీను వంటి వ్యక్తులు ప్లాట్ యజమానులు తాళ్ల సత్యనారాయణ రెడ్డి, పండుగల వెంకటేష్, నవీన్ రెడ్డి, బద్రి అశోక్, రఘు, వెంకట్ రెడ్డి లతో గొడవకు దిగారు. ఈ ఘర్షణలో తాళ్ల సత్యనారాయణ రెడ్డి తలకు గాయమవగా, సంరెడ్డి బాల్ రెడ్డి తలకు, కాలికి గాయాలయ్యాయి.ఇద్దరు పక్షాలు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసులు నమోదు చేసినట్టు సమాచారం. కాగా, ఈ భూమి వివాదంలో జోక్యంచేసుకోకూడదని హైకోర్టు 2025 ఫిబ్రవరి 19న (డబ్ల్యూ పి 4406/2025) హయత్ నగర్ పోలీసు, అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు, హైడ్రా మరియు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయం గమనార్హం.

# నేడు కీసర ప్రాంతంలో -విద్యుత్ సరఫరా అంతరాయం -

కీసర / నగరనిజం: ఫీడర్ నిర్వహణ, వేసవి కార్యాచరణ ప్రణాళిక పనులు, డీసీ పనుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.1. 11 కెవి బర్షిగూడ ఫీడర్ – రాంపల్లి దయార సబ్‌స్టేషన్ నుండిసమయం: మధ్యాహ్నం 04:00 గంటల నుండి 05:00 గంటల వరకుప్రాంతాలు: బర్షిగూడ గ్రామం, బోగారం గ్రామం అగలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు2. 11 కెవి కరీంలగూడ ఫీడర్ – రాంపల్లి సబ్‌స్టేషన్ నుండిసమయం: ఉదయం 09:00 గంటల నుండి 10:00 గంటల వరకుప్రాంతాలు: కరీంలగూడ గ్రామం, శిల్పా వెంచర్, తారక ఎన్‌క్లేవ్, కాకతీయ ఎన్‌క్లేవ్, శుభాకర ఎన్‌క్లేవ్, అక్షయ ఎన్‌క్లేవ్, సాహితీ హరహర, లోటస్ కౌంటీ, సాయి కాలనీ, చంద్ర ఎన్‌క్లేవ్, రాజిరెడ్డి ఎన్‌క్లేవ్, మైత్రీ నగర్, భగవాన్ కాలనీ, గ్రీన్ సిటీ, నక్షత్ర ఎన్‌క్లేవ్, లెజెండ్ కాలనీ,నీలగిరి ఎస్టేట్.3. 11 కెవి రామాలయం ఫీడర్ – రాంపల్లి సబ్‌స్టేషన్ నుండిసమయాలు: ఉదయం 10:00 గంటల నుండి 11:00 గంటల వరకుమధ్యాహ్నం 03:00 గంటల నుండి 05:00 గంటల వరకుప్రాంతాలు: పై కరీంలగూడ ఫీడర్ కింద పేర్కొన్న అన్ని ప్రాంతాలుసందర్భం: ఫీడర్ నిర్వహణ పనులు, వేసవి కార్యాచరణ ప్రణాళిక పనులు, డీసీ పనుల నిమిత్తం.ఎస్. మురళీ కృష్ణసహాయ కార్యనిర్వాహణ ఇంజినీర్, ఆపరేషన్, కీసర ఒక ప్రకటన తెలపారు.

# తొండుపల్లిలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడి మృతి

- అనారోగ్యంతో మృత్యువాత పడ్డ ఉద్యమకారుడు రాచమల్ల నరసింహ
- నరసింహ మృతికి వివిధ పార్టీల నేతల సంతాపం
- మృతుడు నరసింహ తొండుపల్లి మాజీ సర్పంచ్ ఆర్.ఎస్ అంజయ్య తో పాటు బీ.ఆర్.ఎస్ నేత రాచమల్ల సురేష్ కు స్వయాన సోదరుడు



రాజేంద్రనగర్, మే 2(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మండలానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత రాచమల్ల నరసింహ అనారోగ్యంతో మృతి చెందారు. అనారోగ్యంతో మృత్యువాత పడ్డ రాచమల్ల నరసింహ తొండుపల్లి మాజీ సర్పంచ్ రాచమల్ల అంజయ్య తో పాటు బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాచమల్ల సురేష్ కు స్వయాన సోదరుడు.రాచమల్ల నరసింహ మృతి పట్ల వివిధ పార్టీల నేతలు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత రాచమల్ల నరసింహ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం సమయంలో రాచమల్ల నరసింహ చురుకైన నేతగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్నారు. శంషాబాద్ మండలంలో మలిదశ ఉద్యమంలో పాల్గొన్న నేతలను వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. వారిలో రాచమల్ల నరసింహ ఒకరు. రాష్ట్ర సాధన ఉద్యమం నుండి మొదలుకొని రాష్ట్రం ఆవిర్భావం వరకు ఆయన గులాబీ జెండాను భుజంపై మోస్తూ తిరిగారు. అయితే నరసింహ గత కొంతకాలంగా అనారోగ్యంతో మంచం పట్టారు. ఈ క్రమంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారంనాడు కన్నుమూశారు.

**• నరసింహ కు వివిధ పార్టీల నేతల సంతాపం**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు బీఆర్ఎస్ సీనియర్ నేత రాచమల్ల నరసింహ అకాల మరణం పట్ల వివిధ పార్టీల నేతలు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శంషాబాద్ మండల్ తెలంగాణ జేఏసీ మాజీ అధ్యక్షుడు దేవరంపల్లి బుచ్చిరెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యమ నేతలు మంచర్ల శ్రీనివాస్, మంచర్ల మోహన్ రావు, కొనమొల్ల శ్రీనివాస్, పాల్మాకుల్ అశోక్,
చిన్న గండు రాజేందర్, ఆనంద్, ఆర్.కె రమేష్, పోతుగంటి జగ్గయ్య, మాజీ కౌన్సిలర్లు పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్, కొండా ప్రవీణ్ గౌడ్, పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ తదితర నేతలు నరసింహ మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

**• నరసింహ మృతి పట్ల ఈగ గిరిబాబు ముదిరాజ్ సంతాపం**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రాచమల్ల నరసింహ అకాల మరణం పట్ల ఎస్.వీ.జి డెవలపర్స్ పార్ట్నర్ ఈగ గిరిబాబు ముదిరాజ్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు నరసింహ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. నరసింహ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఈగ గిరిబాబు ముదిరాజ్ ఆకాంక్షించారు.

## మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి
- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు
- అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి
- భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు , ఇందిరమ్మ ఇండ్ల, నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి వర్యులు పొంగులేటి



మెదక్ బ్యూరో/నగర నిజం: భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ,అదనపు కలెక్టర్ లు మాధురి , చంద్రశేఖర్ , రెవెన్యూ అధికారులు , సంబంధిత అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు.భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు.600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు. పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రా మీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. ఈ నెల 5 నుంచి 20 వరకు రెవెన్యూ అధికారులు టీంలు ఏర్పాటు చేసి గ్రామ రెవెన్యూలు సదస్సులు నిర్వహించి గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించాలన్నారు.ఈ వీడియో సమావేశంలో రెవెన్యూ అధికారులు , గృహనిర్మాణ సంస్థ అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లతో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్




మెదక్ బ్యూరో/నగర నిజం: సిద్దిపేట 02 మే 2025 ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు.గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 4 మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు ప్రతీ జిల్లా కొక పైలెట్ మండలం ఏర్పాటుచేసి 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని , 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో భూభారతి చట్టం 2025 అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లువిద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ాఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మాట్లాడుతూ జిల్లాలో భూభారతి చట్టం 2025 అమలుకు పైలెట్గా మండలంలో అక్కన్నపేట మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు అక్కన్నపేట మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక వేగవంతం చేసి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇండ్లు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో యుజి నీట్ పరీక్షను పగటి బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నుండి కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, ఆర్డీవోలు, హౌసింగ్ పీడీ, అక్కన్నపేట తాసిల్దార్, నీట్ పరీక్ష నిర్వహణ అధికారులు, డిఆర్డిఓ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం



మెదక్ బ్యూరో/నగర నిజం మనోహరాబాద్: కాశ్మీర్లోని పెహల్గాంలో 28 మంది హిందువులను కిరాతకంగా చంపినటువంటి ఇస్లామిక్ టెర్రరిస్టుల దుశ్చర్యకు నిరసనగా ఈరోజు మనోహరాబాద్ మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జి లతో కోవొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్,రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ గారు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేందర్ చారి,మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సాదు సత్యనారాయణ, కొత్తూరి నర్సింలు, మండల సీనియర్ నాయకులు పాగాలా అజయ్, కొల్తూరి నరేష్ గౌడ్,కొత్తూరి మల్లేష్, హరిబాబు గౌడ్,కరాటే మల్లేష్, మామిళ్ళ ప్రణయ్, చాపల విజయ్, కిరణ్, రాజేష్ గౌడ్, శ్రీశైలం యాదవ్, రితీష్ ముదిరాజ్, ఎర్ర కృష్ణ, ఉసిరిక పల్లి రాజు, బాలకృష్ణ, కర్రె కనకరాజు, ప్రవీణ్ యాదవ్, పంది నవీన్, మంచి గిరీష్, కళ్లెం యాదగిరి, నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహాయ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్ మండలం కళ్ళకల్ గ్రామానికి చెందిన గుంటుక మీనా రెడ్డి అనారోగ్యంతో హాస్పటల్లో చికిత్స పొందారు వారిది నిరుపేద కుటుంబ కావడంతో దానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహాయ సహకారంతో 57500 /సీఎం రిలీఫ్ ఫండ్ ను వారికి అందజేయడం జరిగింది నిరుపేద కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొత్త కాపు శ్రీనివాస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ ఉపసర్పంచ్ తుమ్మల రాజు యాదవ్ వీరబోయిన గోపాల్ ఊట్ల సత్యనారాయణ కటికే అశోక్ %ణచీ%రాజు దండు పొచ్చి గజ్వేల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యెషం నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

## మధురానగర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

- వడదెబ్బతో మృతి చెందినట్లు అనుమానాలు
- మధురానగర్ లోని ఎయిర్ పోర్ట్ గర్ల్స్ హాస్టల్ వద్ద ఘటన
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఆర్జీఐఏ పోలీసులు






రాజేంద్రనగర్, మే 2(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మధురానగర్ కాలనీలో గుర్తుతెలియని ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుడు వడదెబ్బతో మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి మధురానగర్ కాలనీ లోని ఎయిర్ పోర్ట్ లేడీస్ హాస్టల్ వద్ద శుక్రవారం నాడు చోటు చేసుకుంది. శంషాబాద్ ఆర్ జి ఐ ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు, ఎస్సై శ్రీధర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి మధురానగర్ కాలనీ రోడ్ నెంబర్ 5 లోని ఎయిర్ పోర్ట్ లేడీస్ హాస్టల్ పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘటన స్థలాన్ని సందర్శించిన ఆర్జీఐఏ పోలీసులు... మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు గత కొన్ని రోజులుగా మధురానగర్ కాలనీ లో బిక్షాటన చేస్తూ సంచరించినట్లు కాలనీవాసులు చెబుతున్నారు. అయితే ఆకలి బాధ లేదా ఎండ దెబ్బతో మృతి చెంది ఉంటాడని అనుమానిస్తున్నట్లు సీఐ బాలరాజు, ఎస్సై శ్రీధర్ వెల్లడించారు. ఈ మేరకు యు ఎస్/ 194 బి ఎన్ ఎస్ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి పోస్టుమార్టం గదిలో భద్రపరిచినట్లు చెప్పారు. మృతుడికి సంబంధించి ఎవరైనా బంధువులు ఉంటే శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ మొబైల్ నెంబర్లు 8712567980 లేదా 9491053295 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని సీఐ బాలరాజు, ఎస్ఐ శ్రీధర్ సూచించారు.

## తూప్రాన్ గీతా విద్యార్థిని అభినందించిన డీఈవో



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్:పదో తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన తూప్రాన్ గీతా పాఠశాల విద్యార్థి పి.నిశాంత్ ను మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్ అభినందించారు.భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి తల్లితండ్రులకు ,దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## వైభవంగా కామరాతి సమేత బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన

- శేరిగూడ భద్రాయపల్లి బీరప్ప ఉత్సవాల్లో మొదటి ఘట్టం పూర్తి ధ్వజస్తంభం, ఆలయ శిఖరాల ఏర్పాటు..
- యజ్ఞ యాగాదుల్లో పాల్గొన్న జడ్పీటిసి మాజీ సభ్యులు ఎమ్మే శ్రీలత సత్యనారాయణ దంపతులు, కురుమ జంటలు..



షాద్నగర్ ప్రతినిధి మే 2 నగర నిజం శేరిగూడ భద్రాయపల్లి గ్రామంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ కామరాతి దేవి సమేత శ్రీ బీరప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం మొదటి ఘట్టం పూర్తయింది. జలధివాసం అనంతరం బీరప్ప కామరాతీదేవి విగ్రహాలతో పాటు ఉప ఆలయాలకు చెందిన మహంకాళి, బుగ్గ పోచమ్మ విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం ఆలయం ముందు ఏకశిల ధ్వజస్తంభం, గర్భాలయ గోపురాలపై శిఖర కళాశాలను ఏర్పాటు చేశారు. అనంతరం కురుమ కులస్తులు ప్రత్యేక యజ్ఞ క్రతువులో పాల్గొన్నారు. తీర్థప్రసాద వితరణ అనంతరం యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు ఉపవాస దీక్షలు విరమించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ వేడుకలో జడ్పిటిసి మాజీ సభ్యురాలు శ్రీలత, కడల శ్రీశైలం, ఎమ్మే వెంకటయ్య, ఎమ్మె అజయ్, కుమ్మరిగూడెం పాండు, ఎమ్మే బాలరాజ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఫైరింగ్ రేంజ్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐజి .చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్



మెదక్ బ్యూరో/నగర నిజం: ఫైరింగ్ రేంజ్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐజి .చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా పోలీస్ సిబ్బందికి ప్రతి సంవత్సరం ఫైరింగ్ ప్రాక్టీస్ ఉంటుంది అని అన్నారు.దానిలో బాగంగా మెదక్ సిబ్బంది ఫైరింగ్ చేయుటకు సిద్దిపేట జిల్లాలోని రాజగోపాల్పేట్ వద్ద ఉన్న ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ ప్రాక్టీస్ కు వెళ్లేవారని అన్నారు.ఇప్పుడు ఇక్కడ చూట్టుప్రక్కల చేస్తే రాళ్లు రప్పలతో ఉన్న దానిని కూడా ఎంతో అద్భుతంగా తీర్చి దిదినందుకు కృషి చేసిన జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ . రాహుల్ రాజ్ ఐఏఎస్ ప్రత్యేక శ్రద్ధ వహించి పోలీస్ సిబ్బందికి ఫైరింగ్ రేంజ్ ఏర్పాటుకు భూమిని కేటాయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఫైరింగ్ రేంజ్ లో రేంజ్ డిసిప్లేన్ పాటించాలని అన్నారు. ప్రజలకు సేవలు అందించేందుకు పోలీసు అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు ఆయుధం నైపుణ్యాన్నిమెరుగుపరుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీయస్పి ఎస్.వెంకట్ రెడ్డి మరియు మెదక్ డీయస్పీ. . ప్రసన్న కుమార్ మరియు సీఐ లు మరియు ఎసై లు, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలి

**రాజీవ్ యువ వికాస పథకం పక్కాగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




మెదక్ బ్యూరో /నగర నిజం, 02 మే –2025ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో లిఅదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్లు, సంబంధిత జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఎంపీఓలు, ఏఈలు, డీఈలు, ఈఈలతో టెలి కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిరుపేదలకు సొంత ఇళ్లను అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు.జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఇందిరమ్మ ఇళ్లకు వచ్చిన దరఖాస్తులు ఆధారంగా,సర్వే పూర్తికావచ్చిందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న మిగిలిన వాటి పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలని పరిశీలన అధికారులను ఆదేశించారు.అలాగే ఏరోజుకు ఆరోజు సర్వే చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్ లో పక్కాగా నమోదు చేయాలని ఎంపిడిఓలకు సూచించారు. ఇందులో భాగంగా అనర్హులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని, అర్హులను మాత్రమే గుర్తించాలని మండల ప్రత్యేక అధికారులకు వివరించారు.జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని పగడ్బందీగా అమలు చేయడానికి లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, హౌసింగ్ పీడీ మాణిక్యం, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి ప్యూరిఫైడ్ యంత్రాన్ని అందజేసిన మోరి శెట్టి సంతోష్ కుమార్




మనసురాబాద్ / నగరనిజం: మనసురాబాద్ డివిజన్‌లోని వివేకానంద నగర్ కాలనీలో ఉన్న పద్మశాలి భవన్ వృద్ధాశ్రమంలో శుక్రవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీకి చెందిన స్థానిక నాయకుడు మొరిశెట్టి సంతోష్ కుమార్ శుద్ధమైన తాగునీటి కోసం వాటర్ ప్యూరిఫైడ్ యంత్రాన్ని విరాళంగా అందించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆరోగ్యకరమైన నీరు అందాలనే ఉద్దేశంతో ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వృద్ధులు సంతోషం వ్యక్తం చేస్తూ మొరిశెట్టి సంతోష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహేశ్ గౌడ్, సరాబు అంజిబాబు, నరేందర్ రెడ్డి, యాదగిరి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

3 శనివారం,మే,2025

# పేదలను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిన మహనీయుడు భగవత్ రామానుజాచార్యులు - గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

- త్రిదండి చిన్న జీయర్ స్వామికి గవర్నర్ ప్రశంసలు
- భగవత్ రామానుజాచార్యుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న చిన్న జీయర్ స్వామి గొప్ప మహనీయుడన్న గవర్నర్
- ముచ్చింతల్ సమతా మూర్తి 1008వ తిరునక్షత్ర మహోత్సవంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు





రాజేంద్రనగర్, మే 2(నగరనిజం ప్రతినిధి):పేద ప్రజలతో పాటు నిమ్న వర్గాల ప్రజానీకాన్ని ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించడంలో భగవత్ రామానుజాచార్యులు ఎనలేని కృషి చేశారని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. సమాజాన్ని భక్తి మార్గంలో నడిపించడానికి భగవత్ రామానుజాచార్యుల ఆకాంక్షను నెరవేరుస్తున్న త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి చేస్తున్న కృషి అభినందనీయమని గవర్నర్ ప్రశంసల వర్షం కురిపించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని సమతా మూర్తి ప్రాంగణంలో శుక్రవారం నాడు భగవత్ రామానుజాచార్యుల 1008వ తిరు నక్షత్రం మహోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు గవర్నర్ కు శ్రీరామనగరం లోని ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.... భగవత్ రామానుజాచార్యుల 1008వ తిరు నక్షత్ర మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. పేద ప్రజలతో పాటు అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజానీకాన్ని ఆధ్యాత్మిక మార్గంలో నడిపించడానికి భగవత్ రామానుజాచార్యులు చేసిన కృషి ఎనలేనిది అన్నారు. భగవత్ రామానుజాచార్యులు అందరికీ ఆదర్శప్రాయుడని గవర్నర్ అభిప్రాయపడ్డారు. మరోవైపు భగవత్ రామానుజాచార్యుల ఆశయాల సాధన కోసం త్రిదండి చిన్న జీయర్ స్వామి చేస్తున్న కృషి పట్ల గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజంలో ప్రజానీకానికి భగవత్ రామానుజాచార్యుల సందేశాన్ని చాటి చెబుతూనే....ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడానికి చిన్న జీయర్ స్వామి ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ భగవత్ రామానుజాచార్యుల తో పాటు త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి సూచించిన మార్గంలో నడుచుకోవాలని రాష్ట్ర ప్రజానీకానికి గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళా శాసనాలు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమతా మూర్తి విగ్రహాన్ని సందర్శించడంతో పాటు 108 దివ్య క్షేత్రాలను సందర్శించారు.

**● గట్టి భద్రతా చర్యలు**

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమతా మూర్తి ప్రాంగణం వద్ద పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి, శ్రీ అహోబిల జీయర్ స్వామి, రామనాథ జీయర్ స్వామి, మై హోమ్ సంస్థల అధినేత జూపల్లి రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఆర్టిఏ సేవలు పునరుద్ధరించాలి

- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెంటా గౌడ్, తదితరులు.



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్ మనోహరాబాద్ మండల ప్రజలు ఆర్టిఏ పనులకు గాను సుమారు 60 కిలోమీటర్లు వరకు వెళ్ళవలసి వస్తుందని తూప్రాన్ డివిజన్ కేంద్రంలో వారానికి రెండు రోజులు ఆర్టిఏ సేవలు పునరుద్ధరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్కు వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ తూముకుంట నరసారెడ్డి, వారితోపాటు కాంగ్రెస్ నాయకులు పెంట గౌడ్, విట్టల్ రెడ్డి, రాజు యాదవ్, వెంకటేష్ గుప్తా తదితరులు మంత్రికి వినతిపత్రం అందజేశారు.

# ఎస్ఎస్సి -2025 ఫలితాల్లో యాలాల మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 2:ఎస్ఎస్సి- 2025 పరీక్షలలో యాలాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు చైతన్య, పూజ, మానూషలను పిఆర్టీయూ టీఎస్ యాలాల శాఖ ఆధ్వర్యంలో అభినందించి నగదు బహుమతులతో సత్కరించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి . రమేష్ మాట్లాడుతూ,పిఆర్టీయూ టీఎస్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటు ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించడం ఎంతో సంతోషకరం అని అన్నారు. పిఆర్టీయూ టీఎస్ యాలాల మండల అధ్యక్షులు కృష్ణ రెడ్డి మాట్లాడుతూ,"ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ఫలితాలు సాధించడం హర్షణీయం. ఇది ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ఫలితం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి %జష్ట్ర%. రాములు, జిల్లా గౌరవ అధ్యక్షులు డి . వెంకట్రాంరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ పీ.మహేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు శెట్టి విజయ్ కుమార్, రాంచేందర్, వెంకటయ్య, విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 'ప్రభంజనం'









- కార్పొరేట్ స్థాయి ర్యాంకులతో దూసుకెళ్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్
- గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులతో తిరుగులేని విజయం
- విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే స్కూల్ లక్ష్యం
- కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చైర్మన్ ఎస్. రాజు
- గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యం
- 7 మంది విద్యార్థులకు పైగా 500 పై చిలుకు మార్కులు
- మరోమారు విజయకేతనం ఎగురవేసిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్
- క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు
- తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం
- కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ బి.భవిత

ఇబ్రహీంపట్నం, మే 2 (నగరనిజం) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో తుర్కయాంజాల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎస్.ఎస్.సీ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చైర్మన్ ఎస్. రాజు, డైరెక్టర్ బి.భవిత తెలిపారు. పది ఫలితాలలో జి.అక్షర కు 600 మార్కులను గాను 574, పి.రాంవివేక్ కు 600 మార్కులకు గాను 567 మార్కులు, మొత్తం 7 మంది విద్యార్థులు 500 పై చిలుకు మార్కులు సాధించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరంతా రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ స్కూల్ విద్యార్థులతో పోటీపడి

ఉత్తమ ఫలితాలు సాధించారని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ బి.భవిత పేర్కొన్నారు. పరీక్షలు ఏవైనా కూడా ఫలితాలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటున్నారని తెలిపారు. అత్యంత ప్రణాళిక విద్య భోధన చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ స్కూల్ విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. పది ఫలితాలలో తమ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ స్కూల్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం అభినందించారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేస్తూ అన్ని విధాలుగా విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం ద్వారానే జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చునని తెలిపారు. పది ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ ఫలితాలతో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా నడుపుతున్న సంస్థ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ అని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించే విధంగా కృషి చేసి, ప్రజల మన్ననలు మరింతగా పొందుతామని తెలిపారు. విద్యార్థులు మరెన్నో విజయాలు సాధించే విధంగా మా తోడ్పాటు ఉంటుందన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో స్కూల్ ఏఓ కరుణ్ కుమార్, అధ్యాపక బృందం, తదితరులున్నారు.

# నేడు జరిగే నీ గానమే నా ప్రాణం 50 వేడుకలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగే స్వర్ణోత్సవ వేడుకకు పెద్ద ఎత్తున పాల్గొనండి



సరూర్నగర్/ నగర నిజం : అఖిలభారత అయ్యప్ప దీక్ష సమితి ఆధ్వర్యంలో నీ గానమే నా ప్రాణం 50 వేదికలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుక శనివారం నాడు కొత్తపేటలోని బాబు జగ్జీవన్ భవన్ లో జరగనున్నది. ఈ సందర్భంగా ప్రచార సమితి సభ్యులు మాట్లాడుతూ గత 43 సంవత్సరాల నుండి ఈ ప్రచార సమితి ఆధ్వర్యంలో నీ గానమే నా ప్రాణం సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసారి 50 వేడుకలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సభ, స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం నాడు జరిగే స్వర్ణోత్సవ కార్యక్రమంలో భాగంగా పథకావిష్కరణ, గోపూజ, దీపారాధన, తదితర కార్యక్రమాలు, అనంతరం సన్మాన సభ జరగనున్నదని అన్నారు. ఈ సభ ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు ఉంటుందని అన్నారు. దాదాపుగా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి ముఖ్యంగా నాలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో ఈ స్వర్ణోత్సవ వేడుకలో పాల్గొంటారని అన్నారు. 300 మందికి పైగా సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. కావున అయ్యప్ప స్వామి భక్తులు, సమితి సభ్యులు కుటుంబ సభ్యులు హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి డాక్టర్ కొండ దేవయ్య గురుస్వామి, జాతీయ ప్రచార కార్యదర్శి ప్రేమ్ గాంధీ గురు స్వామి, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి పుట్ట నరేందర్ రెడ్డి గురుస్వామి, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి వాసు గురుస్వామి, గౌరవ సలహా దారులు కేశవ శర్మ గురు స్వామి, భాగ్య నగర్ పి.ఆర్.ఓ సతీష్ గుప్తా గురుస్వామి, తెలంగాణ రాష్ట్ర అన్నప్రసాద కమిటి అధ్యక్షులు తాండ్ర రామ్ ప్రసాద్ గురుస్వామి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనిల్ గుప్తా గురుస్వామి, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజు దేశ్ పాండే పాల్గొన్నారు.



# న్యాయవాది శ్రీనివాస్ మంద కూతురి పుట్టినరోజు వేడుకల సందర్భంగా బ్లైండ్ స్కూల్లో అన్నదానం, కోర్టులో చెరుకు రసం పంపిణీ





ఎల్బీనగర్/నగర నిజం : న్యాయవాది శ్రీనివాస్ మంద ఏప్రిల్ 21 వ తేదీన తన పాప మూడవ పుట్టినరోజు సందర్భంగా ఆ రోజు బేగంపేట్ లోని దేవ్నర్ పౌండేషన్ ఫర్ ది బ్లైండ్ (అందుల పాఠశాలలో 450 మంది పిల్లలకు ఆ భగవంతుడి ఆశీస్సులతో తన తల్లిదండ్రుల ఆశీస్సులతో మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు అదేవిధంగా ఏప్రిల్ 30వ తేదీన న్యాయవాది శ్రీనివాస్ మంద ప్రాక్టీస్ మొదలు పెట్టిన అతని మదర్ కోర్టు అయిన రంగారెడ్డి కోర్టులో చెరుకు రసం పంపిణీ చేయడం జరిగింది. ఇందుకు గాను సహకరించిన రంగారెడ్డి కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులంతా ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. తాను తలపెట్టిన ఈ చెరుకు రసం పంపిణీ కార్యక్రమంలో సీనియర్లు, జూనియర్లు మహిళా న్యాయవాదులు, కోర్టుకు వచ్చిన క్లైంట్స్ కూడా పాల్గొన్నారు. ప్రతి ఒక్క సీనియర్ న్యాయవాదులు మహిళ న్యాయవాదులు క్లైంట్స్ అందరూ కూడా మా పాపకి జన్మదిన శుభాకాంక్షలు చెప్తూ ఆ దేవుని ఆశీస్సులు తన పాపకు ఉండాలని మనసారా దీవించడం జరిగింది. ఇంతటి అవకాశాన్ని తనకు కల్పించడానికి కారణమైనటువంటి రంగారెడ్డి కోర్ట్ ప్రెసిడెంట్ అయిన ప్రతాప్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కార్తీక్ గార్లు వారి టీం తాను అనుమతి అడగగానే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మరొక విషయం ఏమిటంటే చాలామంది సీనియర్ న్యాయవాదులు ఇప్పుడున్న కోకోకోలా, తంసప్, స్ప్రైట్ లాంటివి శీతల పానీయాలు త్రాగి వారి ఆరోగ్యాలను పాడు చేసుకోవడమే తప్ప మరొకటి లేదని,సహజ సిద్ధంగా దొరికేటటువంటి ఈ చెరుకు రసాన్ని తాగడం వలన ఆరోగ్యంతో పాటు వ్యవసాయాన్ని రైతులను కూడా ప్రోత్సహించినట్లు అవుతుందని, సీనియర్ న్యాయవాదులు వారి అభిప్రాయం వ్యక్తం చేశారు.అలాగే వారితో పాటు సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడు అయినటువంటి శ్రీనాథ్ పిల్లరిశెట్టి వారి అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది.



# ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు

**ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు**

**ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు 28 మండలాల్లో భూభారతి**

**నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ లో**

**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




హైదరాబాద్:- ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లతో మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్1,లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు.5 నుంచి 20వ తేదీవరకు.. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని , పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.

## నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.ఈ సమావేశం లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సి.సి. ఎల్. ఎ డైరెక్టర్ మకరంద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి, వి. పి. గౌతమ్ , లా ఆర్డర్ డిఐజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు గౌతం, సైబరాబాదు డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టరు రాధికాగుప్తా, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డీఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE